ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 02-02-2026 సంపుటి : 1 సంచిక :226 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## బడ్జెట్ 2026 : ట్యాక్స్ పేయర్స్‌కు...
# బిగ్ రిలీఫ్ రానుందా..?


పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చు : ఆర్థిక నిపుణులు


- బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి
- సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయి
- పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది
- తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయం




ఆదివారం (ఫిబ్రవరి 1) ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బడ్జెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బడ్జెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బడ్జెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుంది. పాత

..2వ పేజీలో





## అమరావతి చట్టబద్ధతకు...
# లైన్ క్లియర్..!!

మోదీ సర్కార్ కీలక నిర్ణయం..

అమరావతి చట్టబద్ధత బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చింది కేంద్ర హోంశాఖ

అమరావతి చట్టబద్ధత బిల్లుకు క్లియరెన్స్ ఇచ్చింది కేంద్ర హోంశాఖ. నాలుగు కేంద్ర శాఖలు అభిప్రాయం అనంతరం.. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపనుంది. ఈ బిల్లుతో కూటమి ప్రభుత్వానికి కలిగే ప్రయోజనం ఏంటి..? అమరావతి బిల్లుపై పార్లమెంటులో వైసీపీ స్టాండ్ ఏవిధంగా ఉండనుంది..?

- ఈ బిల్లుతో కూటమి ప్రభుత్వానికి కలిగే ప్రయోజనం ఏంటి..?
- అమరావతిని ఎంపిక చేసి, 2014లో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి
- 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి పక్కకు పోయి తెరమీదికి మూడు రాజధానుల అంశం
- మళ్లీ 2024లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది
- ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ కోరింది
- విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది
- 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడవు ముగియడంతో ఏపీకి ప్రత్యేక శాశ్వత రాజధానిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది
- ఈ బిల్లు ఆమోదం పొందితే ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి శాశ్వత పరిష్కారం లభించినట్లే..
- ఎన్డీఏ ప్రభుత్వానికి ఉభయసభల్లో పూర్తి మెజారిటీ ఉండటంతో బిల్లు ఆమోదం లాంఛనమే...

..2వ పేజీలో



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు లైన్ క్లియర్ అయింది. ఈ ఫైల్‌కు కేంద్ర హోం శాఖ ఇప్పటికే ఆమోద ముద్ర వేసింది. ఇక న్యాయశాఖ, పట్టణాభివృద్ధిశాఖలతో పాటు మరో రెండు శాఖల అభిప్రాయాలు తీసుకున్న అనంతరం కేంద్ర కేబినెట్ ముందుకు రానుంది అమరావతి రాజధాని బిల్లు. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో బిల్లు పెట్టేందుకు మోదీ సర్కార్ సిద్ధమవుతుంది. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా రాష్ట్ర రాజధానిగా ఏ ప్రాంతం ఉండాలనేది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాధికారం. ఇందుకు అనుగుణంగా అమరావతిని ఎంపిక చేసి, 2014లో భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలు కూడా జరిగాయి. ఏపీలో పాలనా మార్పుతో జాప్యం జరిగింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో అమరావతి పక్కకు పోయి మూడు రాజధానుల అంశం తెరమీదికి వచ్చింది. మళ్లీ 2024లో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో మరోసారి అమరావతిని రాజధానిగా ప్రకటించి పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరింది. ఇటీవల జరిగిన అఖిలపక్ష సమావేశంలో కూడా.. ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని టీడీపీ

## ఈ-సైకిళ్ల పంపిణీతో కుప్పంలో...
# చరిత్ర సృష్టించాం..!!

కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన

- డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు..
- నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం..
- కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం
- రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి
- ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు
- ఈ సూపర్ సైకిల్.. పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది
- సైకిల్‌కు ఓటేశారు.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం
- 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

..2వ పేజీలో

ప్రజావేదికకు సైకిల్‌పై.. అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 3 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు.



కుప్పం: కుప్పం నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. డ్వాక్రా మహిళలకు ఈ-సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. "నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు.. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్..

## తప్పు చేసి మరీ.. వైకాపా..
# సమర్థించుకునే ప్రయత్నం

పెన్షన్లు ఎంతో పారదర్శకంగా.. ఒక రోజు ముందే పంపిణీ

- కూటమి ప్రభుత్వం మాత్రమే తిరుమల పవిత్రతను కాపాడుతోంది
- తిరుమలకు సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరగలేదని సిట్ ఎక్కడా చెప్పలేదు
- ఇప్పటికైనా దేవుడి ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి
- అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయంపై చర్చిస్తాం...
- దావోస్ పర్యటనలో రాష్ట్రాన్ని అత్యుత్తమంగా ప్రమోట్ చేశాం..
- దీని ఫలితాలు త్వరలోనే కనిపిస్తాయి...: మంత్రి టీజీ భరత్

**కర్నూలు:** కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపా నేతలు తప్పు చేసి.. ఇప్పుడేమో అడ్డంగా వాదిస్తున్నారని మంత్రి టీజీ భరత్ విమర్శించారు. కర్నూలు నగరంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పెన్షన్లు ఎంతో పారదర్శకంగా.. ఒక రోజు ముందే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. "కూటమి ప్రభుత్వం మాత్రమే తిరుమల పవిత్రతను కాపాడుతోంది. తిరుమలకు సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరగలేదని సిట్ ఎక్కడా చెప్పలేదు. తప్పు చేసి మరీ.. సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవుడి ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయంపై చర్చిస్తాం. దావోస్ పర్యటనలో రాష్ట్రాన్ని అత్యుత్తమంగా ప్రమోట్ చేశాం. దీని ఫలితాలు త్వరలోనే కనిపిస్తాయి" అని టీజీ భరత్ తెలిపారు.



## బడ్జెట్2026: ట్యాక్స్ పేయర్స్‌కు...
# బిగ్ రిలీఫ్ రానుందా..?

**(మొదటిపేజి తరువాయి)** ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరలీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం (ఐఖా) వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. కానీ అవి తరచుగా లోపాలు, ఫేక్ ఎంట్రీలను కలిగి ఉంటాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగపడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందు బాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని




మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరలీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు.

## అమరావతి చట్టబద్ధతకు...
# లైన్ క్లియర్..!!

**(మొదటిపేజి తరువాయి)** కోరింది. విభజన చట్టం ప్రకారం పదేళ్ల పాటు రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడవు ముగియడంతో ఏపీకి ప్రత్యేక శాశ్వత రాజధానిని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఏ తేదీ నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ కోరింది. 2024 జూన్ 2న హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా గడవు ముగిసినందున..ఆరోజు నుంచే అమరావతిని రాజధానిగా ప్రకటించాలని కేంద్రాన్ని కోరింది రాష్ట్రప్రభుత్వం. దీంతో విభజన చట్టానికి నోడల్ ఏజన్సీగా ఉన్న కేంద్ర హోం శాఖ అమరావతిని రాజధానిగా ప్రకటించేందుకు చర్యలు మొదలు పెట్టింది. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖల నుంచి హోం శాఖ అభిప్రాయలు కోరింది. గత ప్రభుత్వం తెచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతిపై గందరగోళం ఏర్పడింది. దీంతో భవిష్యత్తులో రాజకీయ మార్పులు వచ్చినా రాజధాని మారకుండా ఉండాలంటే పార్లమెంట్ చట్టబద్ధత ఉండాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. ఈ బిల్లు ఆమోదం పొందితే ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి శాశ్వత పరిష్కారం లభించినట్లే. ఎన్డీఏ ప్రభుత్వానికి ఉభయసభల్లో పూర్తి మెజారిటీ ఉండటంతో బిల్లు ఆమోదం లాంఛనమే. అయితే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు..వైసీపీ ఎటువైపు స్టాండ్ తీసుకుంటుంది అనేది ఆసక్తికరంగా మారింది.

## ఈ-సైకిళ్ల పంపిణీతో కుప్పంలో
# చరిత్ర సృష్టించాం..!!

**(మొదటిపేజి తరువాయి)** పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటేశారు..





అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఏపీలో మరో అతి పెద్ద ఇంటర్నేషనల్
# క్రికెట్ స్టేడియం..!!

పూర్తయిన పనులు.. త్వరలోనే ప్రారంభం..?

**ఏపీలో మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం విశాఖపట్నంలో మాత్రమ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉంది. త్వరలో రాష్ట్ర రాజధాని అమరావతిలో మరో పెద్ద క్రికెట్ స్టేడియం ప్రారంభం కానుంది. ఇప్పటికే పనులు పూర్తి కావొచ్చాయి.**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి అభివద్ధి పనులను షురూ చేసింది. కొత్తగా భవనాలు నిర్మించడంతో పాటు సీడ్ యాక్సెస్ నిర్మాణానికి సిద్ధమైంది. సీడ్ యాక్సెస్ కోసం ఇప్పటికే భూసేకణ ప్రక్రియ పూర్తవ్వగా.. టెండర్ల ప్రక్రియ పూర్తి కావల్సి వస్తోంది. త్వరలోనే సీడ్ యాక్సెస్ నిర్మాణం మొదలు కానుంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో కొత్తగా ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను అందుబాటులోకి తీసుకొస్తుంది. అమారావతిలోని నలలూరు దగ్గర అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణం వేగంగా పూర్తవుతోంది. ప్రస్తుతం 90 శాతం పనులు పూర్తవ్వగా.. త్వరలో దీనిని ప్రారంభించనుంది.

**24 ఎకరాల్లో స్టేడియం...** 24 ఎకరాల్లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నారు. 34 వేల మంది ఇక్కడ ఒకేసారి కూర్చోవచ్చు. తాజాగా ఏపీ మున్సిపల్ శాఖ ఈ స్టేడియం నిర్మాణంపై కీలక అప్డేట్ ఇచ్చింది. ఏసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం పనులు వేగంగా జరుగుతున్నాయని, అంటూ ఓ వీడియోను మున్సిపల్ శాఖ పంచుకుంది. గుంటూరుకు 16 కిలోమీటర్లు, విజయవాడకు 13 కిలోమీటర్ల దూరంలో నవలూరు వద్ద స్టేడియం నిర్మాణం జరగుతుందని, 24 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉంటుందని తెలిపింది. ఇందులో 34 వేల సీటింగ్ సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేసింది. 90 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే స్టేడియం ప్రారంభోత్సవం జరుగుతుందని పేర్కొంది.

**రూ.110 కోట్ల ఖర్చు...** ఈ ఇంటర్నేషనల్ స్టేడియం నిర్మాణం కోసం రూ.110 కోట్లు ఖర్చు చేస్నట్లు ఏపీ మున్సిపల్ శాఖ తెలిపింది. ఈ స్టేడియంలో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇండోర్ నెట్స్ తో పాటు ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థ ఉంటుంది. వర్షం కురిసినా గంటలోనే మళ్లీ మ్యాచ్ నిర్వహించేలా లేటెస్ట్ డ్రైనేజీ వ్యవస్థ ఉంటుంది. ఇక సీటింగ్ పనులు ఇప్పటికే దాదాపుగా పూర్తయ్యాయి. ఇక ఫ్లడ్ లైట్లు, సెంట్రల్ ఏసీ, రంగులు, టైల్స్, ఎలక్ట్రిక్ పనులు పూర్తయ్యాయి. ఇక స్టేడియం బయట డ్రైనేజీ, ప్రహరీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. త్వరలోనే మిగతా చిన్న చిన్న పనులు కూడా పూర్తి కానున్నాయి. ఆ తర్వాత అంతర్జాతీయ స్టేడియం అమరావతిలో అందుబాటులోకి వస్తుందని ఏపీ మున్సిపల్ శాఖ తెలిపింది. రంజీ మ్యాచ్ లతో పాటు ఇంటర్నేషనల్ మ్యాచ్ లు కూడా ఇక్కడ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం ఏపీలోని విశాఖపట్నంలో మాత్రమే ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అందుబాటులో ఉందనే విషయం తెలిసిందే.

# ఈ విషయంలో భారత్ వరల్డ్ నెంబర్ 2

## సంచలనం రేపుతోన్న ఎలాన్ మస్క్ పోస్ట్..

**ప్రపంచంలోనే జీడీపీలో భారత్ భారీ పెరుగుదుల నమోదు చేస్తోంది. ప్రపంచంలోనే భారత్ జీడీపీలో రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మాస్క్ చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. ప్రపంచంలోనే జీడీపీలో టాప్ 10 లిస్ట్ ఇందులో ఉంది.**

భారత్ శరవేగంగా అభివద్ధ దిశగా దూసుకెళ్తుంది. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ వేగంగా డెవలప్ అవుతోంది. ప్రతీ రంగంలో వృద్ధి దిశగా వెళ్తుంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలుస్తోంది. జీడీపీలో భారత్ వేగంగా పెరుగుతూ ప్రపంచ దేశాలను వెనక్కి నెట్టేస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ కుబేరుడు, స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మాస్క్ చేసిన ఓ ట్వీట్ కీలకంగా మారింది. బ్యాలెన్స్ పవర్ మారుతుందంటూ ఆయన చేసిన ట్వీట్ కీలకంగా మారింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి డేటాను బయటపెట్టిన మాస్క్.. ప్రపంచ దేశాల జీడీపీ గురించి ఆసక్తికర పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**రెండో స్థానంలో భారత్..** 2026 ఐఎంఫ్ డేటా ప్రకారం ప్రపంచ జీడీపీ వృద్ధిలో టాప్ 10 దేశాల జాబితాలో భారత్ రెండో స్థానంలో నిలిచింది. తొలి స్థానంలో చైనా ఉంది. ప్రపంచ జీడీపీలో చైనా వాటా 26.2 శాతం ఉండగా ఉంది. ఇక భారత్ 17.0 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఇక యునైటెడ్ స్టేట్స్ 9.9 శాతంతో మూడో స్థానంలో ఉండగా.. నాలుగో స్థానంలో 3.8 శాతంతో ఇండోనేషియా కొనసాగుతోంది. ఇక 2.2 శాతంతో తుర్కియే ఐదో స్థానంలో, 1.5 శాతంతో నైజిరియా ఆరో స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ దేటా చెబుతోంది. ఇక బ్రెజిల్ 1.5 శాతంతో ఏడో స్థానం, 1.6 శాతంతో వియాత్రం ఎనిమిదో స్థానం, 1.7 శాతంతో సౌదీ అరేబియా తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నట్లు ఈ డేటా చెబుతోంది. ఇక పదో స్థానంలో 0.9 శాతంతో జర్మనీ ఉంది. చైనా, భారతదేశం కలపి ప్రపంచ జీడీపీ వృద్ధిలో 43.6 శాతం వాటా కలిగి ఉన్నాయి.



**పెరుగుతున్న భారత్ గ్రాఫ్...** జీడీపీలో భారత్ స్థానం నానాటికి పెరుగుతోంది. గత కొన్నేళ్లుగా జీడీపీలో భారత్ దూసుకుపోతుంది. ప్రపంచంలో అత్యంత వేగంగా భారత ఆర్ధక వ్యవస్థగా డెవలప్ అవుతోంది. రానున్న కొన్నేళ్లల్లో భారత్ అగ్రస్థానానికి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వేలో కూడా భారత్ అత్యంత వేగంగా డెవలప్ అవుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని తెలిపింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత్ జీడీపీ వృద్ధి రేటు 6.8 నుంచి 7.2 శాతం మధ్య ఉంటుందని అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ గ్రోత్ రేటు 7.4 శాతంగా నమోదైంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ దేశ జీడీపీ వేగంగా వృద్ధి చెందుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆర్థిక సంస్కరణలకు ఇందుకు ఊతమిస్తున్నాయి.

# ఏపీలోని విద్యార్థులకు గుడ్ న్యూస్..

## ప్రభుత్వం కొత్త పథకం.. రూ.10 లక్షల వరకు బెనిఫిట్..

**ఏపీలోని పేద విద్యార్థులకు రాష్ట్ర సర్కార్ తీపికబురు అందించింది. విద్యార్థులకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రణం అందిచంనుంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పథకంతో అనుసంధానం కానుంది. విద్యార్థులకే కేవలం ఒక పోర్టల్ ద్వారా వివిధ బ్యాంకుల్లో ఒకేసారి ఎడ్యుకేషన్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.**



ఏపీలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు రుణం అందించనుంది. జీరో వడ్డీతో రుణాలను మంజూరు చేయనుంది. ఇందు కోసం ఒక వెబ్సైట్ ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ పోర్టల్ ద్వారా విద్యార్థుల వివిధ బ్యాంకుల్లో రుణాలకు ఒకేసారి దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థిక స్తోమత లేక చాలామంది విద్యార్థులు చదువుకు దూరమతున్నారు. పేద, సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లోని విద్యార్థులు డబ్బులేక మధ్యలోనే చదువులను ఆపేస్తున్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ఆర్థిక పరిస్థితుల వల్ల ఆగిపోతున్నారు. ఇలాంటి విద్యార్థులకు అండగా నిలిచేందుకు పీఎం విద్యాలక్ష్మి పథకాన్ని ఏపీ ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించింది.

**చంద్రబాబు కీలక ప్రకటన...** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం విద్యాలక్ష్మి ద్వారా విద్యార్థులకు పావలా వడ్డీకే ఎడ్యుకేషన్ లోన్ అందిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని ఏపీలో అమలుకు సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. అయితే ఏపీ ప్రభుత్వం పావలా వడ్డీని కూడా భరించి వడ్డీ లేని రుణాలు విద్యార్థులకు అందించనుంది. ఈ మేరకు పీఎం విద్యాలక్షి పథకంతో ఏపీ ప్రభుత్వం అనుసంధానం కానుంది. ఈ వెబ్సైట్లో 36కిపైగా బ్యాంకులు రిజిస్టర్ అయ్యాయి. విద్యార్థులు దరఖాస్తు చేసుకోగానే పరిశీలించి రుణం మంజూరు చేస్తాయి. ఒక విద్యార్థి ఒకేసారి మూడు బ్యాంకుల్లో రుణం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఇందులో ఉంది. విద్యార్థులు పోర్టల్ లోకి లాగిన్ అయి దరఖాస్తు చేసుకుంటే మొబైల్, ఈమెయిల్ కు ఎప్పటికప్పుడు వివరాలు వస్తాయి. దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి గడువు ఉండదు. రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు.

**అర్హతలు...**

-ఆధార్, పాన్ కార్డ్ -ఎడ్యుకేషన్ సర్టిఫికేట్లు
-కాలేజీ అడ్మిషన్, ఫీజు వివరాలు తెలిపే పత్రాలు
-ఇన్ కమ్ సర్టిఫికేట్
-విద్యార్థి, తల్లిదండ్రుల పాస్ పోర్ట్ సైజు ఫొటోలు
-కుటుంబ వార్షిక ఆదాయం రూ.4 లక్షల్లోపు ఉండాలి
-ఇంజినీరింగ్, మెడికల్, డిగ్రీ కోర్సులు చదువుతున్న వారు అర్హులు
-ఒకేసారి మాత్రమే రుణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

దరఖాస్తు చేసుకోవడం ఎలా..?

-Vidyalakshmi Portal పోర్టల్ లోకి వెళ్లి రిజిస్టర్ చేసుకోవాలి
-కామన్ ఎడ్యుకేషన్ లోన్ అప్లికేషన్ ఫారం నింపాలి
-డాక్యుమెంట్స్ ను స్కాన్ చేసి అప్ లోడ్ చేయాలి
-బ్యాంక్ అధికారులు పరిశిలించి రుణం మంజూరు చేస్తారు
-అర్హతను బట్టి రూ.10 లక్షల వరకు పొందవచ్చు

# అంబటి అసభ్య వ్యాఖ్యలు..

ఎస్పీకి తెదేపా నేతల ఫిర్యాదు

**గుంటూరు:** తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై గుంటూరులో తెదేపా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ.. కాసేపు ఉద్రిక్తతకు కారణమైంది. గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహాపాపం పేరుతో తెదేపా నేతలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీ తొలగించాలని, లేకపోతే తామే తొలగిస్తామని వైకాపా నేత అంబటి రాంబాబు శుక్రవారం చెప్పారు. ఈ క్రమంలో ఇవాళ ఉదయం గోరంట్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబటి ఫ్లెక్సీ వద్దకు వస్తామని ప్రకటించారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీ వద్దకు భారీగా చేరుకున్నారు. గొడవ జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫ్లెక్సీ వద్దకు రావొద్దని అంబటికి పోలీసులు సూచించారు. అయితే, ఆలయంలో పూజల తర్వాత అంబటి ఆ మార్గంలో వెళ్తుండగా తెదేపా శ్రేణులు అడ్డుకున్నాయి. అంబటి కారు దిగేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారించారు. ఆగ్రహంతో ఊగిపోయిన అంబటి రాంబాబు.. ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అంబటిని అక్కడి నుంచి పోలీసులు పంపించేశారు.



**అంబటిపై ఎస్పీకి ఫిర్యాదు..** సీఎం చంద్రబాబుపై అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు జిల్లా తెదేపా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మరో వైపు గుంటూరులోని అంబటి ఇంటి వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని నడిపించిన వారెవరో
# తేలాల్సిందే: మంత్రి పయ్యావుల

**అమరావతి:** తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపాకు క్లీన్‌చీట్ రాలేదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. ఈ అంశంపై పయ్యావుల మీడియాతో మాట్లాడారు. "లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉంది. జంతు అవశేషాలు ఉన్నాయని ఎన్డీడీబీ నిర్ధరణ చేసిన అంశమే సీఎం చంద్రబాబు మాట్లాడారు.



ఇదే అంశం సిట్ అనుబంధ ఛార్జ్‌షీట్ 35వ పేజీలోనూ స్పష్టంగా ఉంది" "కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా?" అని మంత్రి పయ్యావుల అన్నారు.

# పురాతన భారతీయ సంస్కృతిని కళలను పరిరక్షించండి





గాయత్రి వార్తలు

జిల్లాలోని చేబ్రోలును భారత దేశ గ్రామీణ ప్రాంతాలలోని మన చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ, వాటి వివరాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "మన గ్రామం- మన సంస్కృతి" కార్యక్రమం అమలు తీరుతెన్నులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రవీంద్ర, చేబ్రోలు గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావులు ఇంటాక్ బృందానికి కార్యక్రమాన్ని గురించి, చేబ్రోలులో గల వారసత్వ సంపదను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇంటాక్ ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త సింగం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ "మన గ్రామం-మన సంస్కృతి" కార్యక్రమం పురాతన భారతీయ కళలను, సంస్కృతిని, చరిత్రను కాపడటానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ముఖ్యంగా దేశంలోని యువతకు మన ప్రాంచీన సాంప్రదాయాల గోప్పతనాన్ని ఈ కార్యక్రమం చాటిచెబుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇంటాక్ సభ్యులు జాస్తి వీరాంజనేయులు, విజయ్ కుమార్, వేణు, ముదిగోండ రవిశంకర్ తదితరులు పాల్గోన్నారు.

## కొండ గురునాథ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

గాయత్రి వార్తలు

మండలంలోని రవ్వవరం గ్రామంలో శ్రీ కొండ గురునాథ స్వామి వారి తిరుణాల మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు గారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు జీవీ కి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక అర్చనలు, అభిషేకాల్లో ఆయన పాల్గొన్నారు. కొండ గురునాథ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రవ్వవరం గ్రామస్తులకు భక్తులకు తిరుణాల శు భాకాంక్షలు తెలియజేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులో టిప్పర్ స్వాధీనం

గాయత్రి వార్తలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి (బి.ప్రభాకర్ )

ఏలూరు జిల్లా కుక్కునూరు మండలంలోని దాచారం గోదావరి రేవు నుంచి ఇసుకను తరలించడానికి సిద్ధంగా ఉన్న టిప్పర్ ను ఆదివారం రాత్రి కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి సిబ్బందితో వెళ్లి పట్టుకున్నారు. పోలీసులను చూసి



జెసిబిల డ్రైవర్లు పారిపోగా, టిప్పర్ డ్రైవర్ మాత్రం దొరికాడు. డ్రైవర్ పొంతనలేని సమాధానాలు చెప్పడంతో టిప్పర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పంచనామ చేయడానికి రెవెన్యూ అధికారులు ఎవరూ అందుబాటులో లేరని సోమవారం వివరాలు తెలియజేస్తామని ఎస్సై తెలిపారు.

అడ్రస్ లేని రెవెన్యూ అధికారులు :

పది రోజులుగా కుకునూరు మండలంలోని దాచారం గోదావరి ఇసుక రేవులో భారీగా జెసిబిలు,టిప్పరులు పెట్టి రోడ్డు వేస్తున్నా, ఏ అధికారి కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. కొండలు, గుట్టలను అక్రమంగా తవ్వుతూ వందల కొద్ది ట్రాక్టర్ల మట్టిని తరలించుకుపోతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పోలీసులు పట్టుకున్న టిప్పర్ ను పంచనామ చేయడానికి కూడా ఒక రెవిన్యూ అధికారి అందుబాటులో లేరంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్త

## 2వ తేదీన ఏలూరు కలెక్టరేట్ లో PGRS రద్దు

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి ప్రభాకర్)



ఏలూరు కలెక్టరేట్ లో ఈనెల 2వ తేదీన(సోమవారం) జరిగే పి. జి. ఆర్. ఎస్.ను రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి వి విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు గంగానమ్మ జాతర ముగింపులో అమ్మవారిని సాగనంపే కార్యక్రమం సందర్భంగా ఏలూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ మల్లింపులు, తదితర కారణాల దృష్ట్యా ఈనెల 2వ తేదీ సోమవారం ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

# నోరు అదుపులో పెట్టుకోండి : అంబటి రాంబాబు, జోగి రమేష్‌లపై ఎం. సుబ్బయ్య తీవ్ర వ్యాఖ్యలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేస్తున్న వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం. సుబ్బయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ హద్దులు దాటాయని ఆయన మండిపడ్డారు. గత కొద్ది రోజులుగా అంబటి రాంబాబు, జోగి రమేష్ నోటికొచ్చినట్లుగా మాట్లాడుతున్నారని, ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండనీయమని సుబ్బయ్య పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి గానీ, వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య రాజకీయాలకు తగదన్నారు.

తమ గతాన్ని పక్కన పెట్టి ఇతరులపై నైతికత, సంస్కృతి గురించి మాట్లాడడం సరికాదని ఆయన వ్యాఖ్యానించారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు



చేయడం ద్వారా రాజకీయ వాతావరణాన్ని దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇకపై అంబటి రాంబాబు, జోగి రమేష్ ఇద్దరూ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని సుబ్బయ్య హెచ్చరించారు. రాజకీయాల్లో సంస్కృతి, గౌరవం పాటించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇంకొకసారి ఇలాంటి మాటలు పునరావతం చేస్తే ప్రజలు తిరగబడి ప్రజలు తిరగబడి మిమ్మల్ని రాజకీయాలను లేకుండా చేస్తారని తీవ్రంగా మండిపడ్డారు

# అంబటి వ్యాఖ్యలపై తీవ్ర ఖండన : ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కె.జగదీశ్వరి

గాయత్రి వార్తలు, ఏలూరు జిల్లా ఇంచార్జ్ ( బి. ప్రభాకర్)

ముఖ్యమంత్రి,నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నానని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ జగదీశ్వరి కొవ్వాసు జగదీశ్వరి ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఒకప్పుడు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరిచి, సభ్య సమాజం



తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నా, అవి సంస్కారబద్ధంగా, గౌరవప్రదంగా ఉండాలని,వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ప్రజా జీవితంలో ఉన్న నాయకులకు ఏమాత్రం శోభించవని హితవు పలికారు. ఇటువంటి వ్యాఖ్యలతో అంబటి రాంబాబు తన రాజకీయ అవగాహన స్థాయిని, సంస్కార రాహిత్యాన్ని ప్రజల ముందు మరోసారి బయటపెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుపై ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం కేవలం రాజకీయ దౌర్భాగ్యమే కాకుండా, ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని,ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఇటువంటి నీచ వ్యాఖ్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. అంబటి రాంబాబు వెంటనే తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జగదీశ్వరి హెచ్చరించారు.

# టైలర్స్ సమస్యల పరిష్కారమే లక్ష్యం జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

టైలర్స్ సంక్షేమమే లక్ష్యంగా శ్రీకాళహస్తి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. అమర్‌నాథ్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో మాట్లాడిన అసోసియేషన్ అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, ఈ నెల 28వ తేదీన జరగనున్న టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సభ్యుల సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి, టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న లేబర్ గుర్తింపు కార్డులు, హెల్త్ స్కీమ్‌ల ద్వారా అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న టైలర్స్‌కు మరింత మద్దతు లభించేలా



అసోసియేషన్ చొరవ చూపుతుందని తెలిపారు. ఈ ప్రయోజనాలను పూర్తిస్థాయిలో పొందాలంటే ప్రతి సభ్యుడు సంఘటితంగా ఉండాలని సూచించారు. టైలర్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి తమ అవసరాలు బలంగా వినిపించవచ్చని, అందుకే ప్రతి టైలర్ సభ్యుడు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్షులు జి.వి. అమర్‌నాథ్, అధ్యక్షులు తొట్టంబేడు బాలయ్య, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సీనియర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో కాళికా పరాశక్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**- ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు**

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

రాజీవ్ నగర్ టైలర్స్ కాలనీ సమీపంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారి ఆలయం మాఘ పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ప్రముఖ సంఖ్యాశాస్త్ర



జ్యోతిష్యులు వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు, హోమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యులు ఎస్.సి.వి నాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు ఆయనను సత్కరించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని ఈ సందర్భంగా ఎస్.సి.వి నాయుడు తెలిపారు. శక్తి స్వరూపిణిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళికా పరాశక్తి అమ్మవారిని భక్తితో దర్శించి మొక్కులు చెల్లిస్తే కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తగ్గుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న భక్తులు అమ్మవారి దర్శనానికి అధికంగా తరలివస్తున్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు

# అంబటి మాటలు హద్దులు దాటాయి...

## క్షమాపణ చెప్పకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు - సుధీర్ రెడ్డి వార్నింగ్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1,గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత, హేయ వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతిని దిగజార్చే స్థాయిలో ఉన్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విమర్శలకు హద్దులు ఉంటాయని, ఆ హద్దులు దాటితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ముఖ్యమంత్రి వంటి గౌరవనీయమైన పదవిని కించపరిచేలా మాట్లాడటం అంబటి రాంబాబు రాజకీయ అహంకారానికి నిదర్శనమని సుధీర్ రెడ్డి విమర్శించారు. ఇలాంటి అసభ్య వ్యాఖ్యలు ప్రజలకు అసహ్యంగా మారాయని, వెంటనే వాటిని వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. క్షమాపణ చెప్పకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తే రాజకీయంగా మాత్రమే కాకుండా



ప్రజాస్థాయిలోనూ తీవ్ర ప్రతిస్పందన తప్పదని సుధీర్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ మాట్లాడితే ఊరుకునేది లేదని, అవసరమైతే గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. అంబటి వ్యాఖ్యలపై వైసీపీ పార్టీ కూడా బాధ్యత నుంచి తప్పించుకోలేదని పేర్కొన్న సుధీర్ రెడ్డి, వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజలే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ దిగజారిన మాటలు కాదు అని తేల్చి చెప్పారు.

# కేంద్ర బడ్జెట్ 2026-27

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి. ప్రభాకర్)

- మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్ ఇనిషియేటివ్ పథకం
- ఖాదీ, చేనేత, హస్త కళల రంగాలకు ప్రోత్సహకాలు
- స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ బ్రాండింగ్ మద్దతు
- ఖాదీ, చేనేత, హస్త కళల్లో యువతకు నైపుణ్య శిక్షణ, నాణ్యత ప్రమాణాలు పెంచటం
- ఒక జిల్లా ఒక వస్తువు (వనర్ డిస్ట్రిక్ వన్ ప్రొడక్ట్) కార్యక్రమం
- గ్రామీణ కార్మికులు, యువతకు శిక్షణ

**పోర్టులు, రైల్వేలు: కేంద్ర బడ్జెట్ 2026-27**

- కంటైనర్ల తయారీ కంపెనీలకు 10 వేల కోట్ల రూపాయలు
- పోర్టులు, రైల్వే కనెక్టివిటీ కింద ఈ నిధులు
- తీర ప్రాంతాల్లో పోర్టులు బలోపేతం చేయటం, షిప్పింగ్ వాటా పెంపునకు చర్యలు
- వారణాసి, పాట్నాలో ఓడల మరమ్మతు కేంద్రాలు ఏర్పాటు
- రాబోయే 5 ఏళ్లల్లో కంటైనరీ తయారీ పరిశ్రమలకు ప్రోత్సహకం కింద ఈ నిధుల వినియోగం

**ఏఐ రంగం : కేంద్ర బడ్జెట్ 2026-27**

- AI ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం అంచనాపై హై లెవల్ స్టాండింగ్ కమిటీ
- ఏయే రంగాలపై AI ప్రభావం ఎంత అనేది పరిశీలన
- ఉద్యోగాలపై AI ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశంపై సర్వే
- AIపై ఉన్నత స్థాయి స్టాడింగ్ కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు

**కేంద్ర బడ్జెట్ 2026-27**

- దేశంలో కొత్తగా ఆల్ ఇండియా ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్ ఏర్పాటు
- మనుషుల ఆస్పత్రులు, పశువుల ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్స్ ప్రయోగశాలలతో లింక్
- ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్ కు సబ్సిడీ పథకం

**పర్యాటక రంగం: కేంద్ర బడ్జెట్ 2026-27**

- తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోని పక్షులను వీక్షించటానికి రైళ్లు
- పులికాట్ సరస్సు పరిరక్షణ, ప్రకృతి ప్రేమికుల కోసం రైళ్లు
- పర్యాటక రంగం అభివృద్ధిలో NRI పెట్టుబడులు 10 నుంచి 24 శాతానికి పెంపు
- స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టటానికి ఎక్కువ అవకాశం
- NRI పెట్టుబడులు 24 శాతానికి పెరగటం ద్వారా మార్కెట్లలో స్థిరత్వం
- NRI పెట్టుబడులు పెరగటం ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో బూస్టింగ్ వస్తుందని అంచనాభాగంగా ఈ నిర్ణయం
- క్రీడల అభివృద్ధికి ఖేలో ఇండియా మిషన్

**మహిళల కోసం షీ మార్ట్స్ ఏర్పాటుఈస్ట్ కోస్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు :**

వచ్చే ఐదేళ్లు టెక్స్‌టైల్ రంగానికి రూ.10వేల కోట్లు 15 పురావస్తు ప్రాంతాల అభివృద్ధి నేషనల్ డిజిటల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు

గ్రాంట్ల రూపంలో రాష్ట్రాలకు రూ.1.40 లక్షల కోట్లు

తగ్గనున్న సెల్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వెహికల్స్ ధరలు

- సెల్ ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలపై సుంకం రద్దు
- విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విడిభాగాలపై సుంకాలు మినహాయింపు
- విమానాల విడిభాగాలపైనా సుంకం రద్దు

**క్యాన్సర్ మందులు: కేంద్ర బడ్జెట్ 2026-27**

- 17 రకాల క్యాన్సర్ మందుల ధరలు తగ్గింపు
- 17 రకాల క్యాన్సర్ మందులపై దిగుమతి సుంకం 20 నుంచి 10 శాతానికి తగ్గింపు
- క్యాన్సర్ మందుల దిగుమతులపై కస్టమ్స్ సుంకం 10 శాతానికి పరిమితంలి

**డేటా సెంటర్లను : కేంద్ర బడ్జెట్ 2026-27**

- భారతదేశంలోని డేటా కౌడ్ సెంటర్లకు బంపరాఫర్
- భారత్ డేటా సెంటర్లు ఉపయోగించే విదేశీ క్లౌడ్ కంపెనీలకు పన్ను లేదు
- 2047 సంవత్సరం వరకు పన్ను మినహాయింపు
- భారత్ డేటా సెంటర్లు ఉపయోగించే విదేశీ క్లౌడ్ కంపెనీలకు ట్యాక్స్ ఫ్రీ

**ఆదాయపన్ను: కేంద్ర బడ్జెట్ 2026-27**

- ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆదాయ పన్ను చట్టం 2025 అమలు
- ITR 1, ITR 2 ఫామ్స్ దాఖలుకు జూలై 31వ తేదీ వరకు గడువు పొడిగింపు
- నామ మాత్రపు ఫీజుతో రిటర్న్ లు సవరించటానికి అవకాశం

**విద్యా,వైద్యం: కేంద్ర బడ్జెట్ 2026-27**

- విద్య, వైద్య ఖర్చుల కోసం లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ కింద ఒజూ రేటును 2 శాతానికి తగ్గింపు
- ఇప్పటి వరకు కింద 5 నుంచి 20 శాతం వరకు ఉంది



- విదేశాల్లో విద్య, వైద్యం కోసం డబ్బులు పంపించే వారికి ఉపయోగం
- విదేశీ టూర్ ప్యాకేజీలపై ఒజూ కూడా 2 శాతానికి తగ్గింపు
- విదేశాల్లో చదువుకునే పిల్లలకు డబ్బులు పంపించే పేరంట్స్ తగ్గనున్న భారం

**కేంద్ర బడ్జెట్ 2026-27**

- హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, అరకు, పశ్చిమ కనుమల్లో పర్యటక కేంద్రాల అభివృద్ధి
- ఒడిశా, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో తాబేలు కేంద్రాలు అభివృద్ధి
- ఈ పర్యాటక కేంద్రాల్లో శాశ్వత అభివృద్ధి కోసం మౌలిక వసతులు ఏర్పాటు
- అంతరాయం లేని రవాణా మార్గాలు ఏర్పాటు దిశగా అన్వేషణ

## గ్రామస్తుల హామీ నిలబెట్టిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**- కల్లిపూడిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి**

తొట్టంబేడు, ఫిబ్రవరి 1, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

తొట్టంబేడు మండలం, తాటిపర్తి పంచాయతీ పరిధిలోని కల్లిపూడి గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ సెవెంత్ బ్రాంచ్ కాలువపై స్మశానానికి వెళ్లేందుకు చిన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్తుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది. ఇప్పటి వరకు మనిషి మరణిస్తే మృతదేహాన్ని స్మశానానికి తీసుకెళ్లేందుకు భయబ్రాంతులతో కాలువ దాటాల్సి వచ్చేదని, పొరపాటున కాలు జారితే కాలువలో పడే ప్రమాదం ఉండేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రమాదాల వల్ల ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.ఈ సమస్యను ఎన్నికల ముందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా, గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో టెండర్ పిలిచినా కాంట్రాక్టర్ పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది.అయితే ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి సూచనల మేరకు 25-04-2025న రూ.18 లక్షల 50 వేల వ్యయంతో మళ్లీ టెండర్ పిలిపించగా, కనపర్తి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ టెండర్‌ను దక్కించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా బ్రిడ్జి నిర్మాణానికి



శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.భారీ వర్షాలు, ఎప్పటికప్పుడు నీటితో నిండుగా ప్రవహించే తెలుగు గంగ సెవెంత్ బ్రాంచ్ కాలువ కారణంగా అనేక ఇబ్బందులు ఎదురైనా, మోటార్ల సహాయంతో నీటిని తొలగిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేశారు. వర్షకాలంలో పనులు చేయడం చాలా కష్టంగా మారిందని కాంట్రాక్టర్ తెలిపారు.ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో ప్రస్తుతం ప్రారంభ దశలో ఉంది. స్మశాన బ్రిడ్జి నిర్మాణంతో తమ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కల్లిపూడి గ్రామ ప్రజలు, ఈ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి రిషితా రెడ్డి, తొట్టంబేడు ఇంచార్జ్ మునిరాజా నాయుడు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో సిద్ధులయ్య స్వామి వార్షికోత్సవంలో కోలా ఆనంద్ ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1, గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణంలోని కొండమిట్ట, పిళ్లారిగుడి వీధిలో కైలాసగిరి పర్వతంపై వెలసియున్న శ్రీశ్రీశ్రీ సిద్ధులయ్య స్వామి వారి 53వ వార్షికోత్సవం మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ప్రత్యేకంగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కోలా ఆనంద్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు భోజన వితరణ చేశారు.భక్తుల స్వామి వారి నామస్మరణలతో, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిశాయి

## అంబటి మాటలను ఖండించిన మంత్రి,ఎమ్మెల్యే

**- రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు హాట్ కామెంట్స్.**

**- సభ్యంగా భాషను నేర్చుకునే వరకు అంబటిని ప్రజలు బహిష్కరించాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపు.**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

చరిత్రలో ఎన్నడూ లేనట్టుగా ప్రజలు 11 సీట్లతో దూరంగా పెట్టిన వైసీపీ పార్టీని,నేతలను మూలన కూర్చోబెట్టినా వారి తీరు మారలేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

బూతులు మాట్లాడడంలో పీహెచ్ డి పొందిన మాజీ మంత్రి అంబటి లాంటి వైసీపీ నేతలు సీ.ఎం.చంద్రబాబు పైన, ఆయన తల్లిదండ్రులపైనా నీచాతి నీచంగా మాట్లాడడం అత్యంత హేయమైనా చర్య అని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకాలు గొడవలు సృష్టిస్తున్న వైసీపీ నేతల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

**అంబటి సభ్యమైన భాష నేర్చుకో**



**: ఎమ్మెల్యే బడేటి చంటి**

ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అభ్యంతర వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఖండించారు. సభ్యంగా భాషను నేర్చుకునేంతవరకు అటువంటి వ్యక్తులను ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అభ్యంతర వ్యాఖ్యలతో రాష్ట్రంలో తీవ్ర స్థాయిలో అగ్గిరాజుకుందన్నారు. ప్రజలు పార్టీ నాయకులు సంయమనం పాటించాలని ఎమ్మెల్యే కోరారు.

## వేదమంత్రాల మధ్య సువర్ణముఖి నదిలో త్రిశూల స్నానం నిర్వహణ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 1,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తిలో మహాశివరాత్రికి ముందు వచ్చే మాఘ పౌర్ణమి పురస్కరించుకొని, ఆదివారం సువర్ణముఖి నదిలో త్రిశూల స్నానం శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది సంప్రదాయానుసారంగా నిర్వహించే ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకునేలా కనులవిందుగా జరిగింది.ఈసందర్భంగా ముందుగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో స్వామి, అమ్మవార్లు, విఘ్నేశ్వరుడు, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నుంచి ఉత్సవ విగ్రహాలను సువర్ణముఖి నది వద్దకు తీసుకువచ్చారు.నది తీరంలో సద్యోముక్తి పురాణం ప్రవచనం అనంతరం త్రిశూల స్నాన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టేసాయి, జీ. గోపినాధ్ పాలకమండలి సభ్యులు పాల్గొని సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తుల పెద్ద ఎత్తున పాల్గొనడంతో త్రిశూల స్నానం ఘనంగా ముగిసింది

## కేంద్ర బడ్జెట్ లో పోలవరానికి మొండి చెయ్యి : సీపీఎం విమర్శ

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)

కేంద్రప్రభుత్వం తరపున ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో పోలవరం ప్రాజెక్టుకు, నిర్వాసితులకు మొండిచేయి చూపిందని సిపిఎం ఏలూరుజిల్లాకమిటీ విమర్శించింది. ఈమేరకు పార్టీ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టును 2027 లోనే పూర్తి చేసేస్తామని కూటమి ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతుంటే జాతీయప్రాజెక్టు పోలవరానికి కేంద్రం గతంకంటే తక్కువ నిధులు కేవలం 3 వేల కోట్ల కేటాయించిందని,ఈనిధులతో ప్రాజెక్టు నిర్మాణం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు?. మరో ప్రక్క నిర్వాసితులకు మొదటిదశలో పునరావాసం కేవలం 20శాతం మాత్రమే పూర్తయిందని, ప్రభుత్వమే లెక్కలు చెప్తుందని ఈబడ్జెట్లో నిర్వాసితులకు పునరావాసం కోసం ఎటువంటి స్పష్టమైన కేటాయింపులు చేయలేదని తెలిపారు.ఈసారి కూడా నిర్వాసితులకు కేంద్రం తీరని అన్యాయం చేసిందన్నారు. మోడీ తాము ఒకటేనని డబల్ ఇంజన్ సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తగిన నిధులు సాధించలేకపోవడంతో పాటు జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని కూడా నిర్మాణానికి,పునరావాసానికి కూడా కేటాయింపులు లేకపోవడం వీరి బంధం ఏమిటో అర్థం అవుతుందన్నారు.ఇది నిర్వాసితులకు రాష్ట్ర ప్రజలకు నష్టదాయకమన్నారు ఈ బడ్జెట్ పై యువనేతలు లోకేష్, కింజరాపు రామ్మోహన్ నాయుడు అద్భుతమైనదని వర్ణించారని, రాష్ట్రానికి మొండి చేయి చూపించడం కూడా అద్భుతమేనా అని ప్రశ్నించారు. కేంద్రంనుండి నిధుల వరద పారుతుందని చెప్పుకున్నప్పటికీ



కనీసం నీటిచుక్కలు వంటి కేటాయింపులు కూడా లేకపోవడం అన్యాయం అని జిల్లా నాయకులు రవి విమర్శించారు.

## భూయజమానులకు గుడ్ న్యూస్!

గాయత్రి వార్తలు, ఏలూరు జిల్లా ఇంచార్జ్ (బి.ప్రభాకర్)



ఏపీలో కూటమి ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియలో కీలక మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఇకపై భూయజమాని సమక్షంలోనే సర్వే నిర్వహించడం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. భూమి యజమాని అందుబాటులో లేకుంటే సర్వేను వాయిదా వేస్తారు. రికార్డులను యజమాని ధ్రువీకరించిన తర్వాతే పాస్ పుస్తకాలు ముద్రిస్తారు. ప్రతి నెల 2 నుంచి 9వ తేదీల మధ్య ఈ పుస్తకాలను పంపిణీ చేయాలని రెవెన్యూ శాఖ సంబంధిత అధికారులకు ఆదేశించింది.

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.